చెన్నూర్, బెల్లంపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు

చెన్నూర్‌లో అభ్యర్థులకు వచ్చిన ఓట్లు..

చెన్నూర్, డిసెంబర్ 3: చెన్నూర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన పలు పార్టీల అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు..

రౌండ్	బీఆర్ఎస్	కాంగ్రెస్	బీజేపీ	మెజార్టీ	మొత్తం మెజార్టీ
1	3046	6134	353	3088	3088
2	2782	5508	386	2726	5814
3	2579	4509	218	1930	7744
4	2997	5691	240	2694	10438
5	2679	4281	193	1602	12040
6	3106	4636	221	1530	13570
7	3799	5807	200	2008	15578
8	3313	6107	190	2794	18372
9	2820	4349	227	1529	19901
10	2335	5816	130	3481	23382
11	2798	5140	143	2342	25724
12	3438	5102	99	1664	27388
13	3366	6028	242	2662	30050
14	3127	5417	212	2290	32340
15	3610	5609	118	1999	34339
16	3370	5200	101	1830	36169
17	664	1093	19	449	36618

బెల్లంపల్లిలో కాంగ్రెస్ పాగా..

కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్

బెల్లంపల్లి, డిసెంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పాగా వేసింది. కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయం సాధించకపోవడంతో ప్రస్తుతం ఆ అభ్యర్థి గడ్డం వినోద్ గెలుపొందడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య 45,339 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోద్ 82, 217, బీజేపీ అభ్యర్థి 3,812 ఓట్లు సాధించారు. గడ్డం వినోద్ 36,878 ఓట్ల మెజార్టీ సాధించి గెలుపొందారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సీపీఐ పార్టీకి మద్దతు తెలపడంతో పోటీలో నిలువలేదు. గత కొన్నేళ్ల కితం బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ నుంచి దాసరి నర్సయ్య గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి గడ్డం వినోద్ గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబురాలు అంబరాన్నంటాయి. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు బాణా సంచా కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డుల్లో కాంగ్రెస్ శ్రేణులు పటాకులు కాల్చుతూ, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబురాలు చేసుకున్నారు.

బెల్లంపల్లి : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

భీమారంలో ర్యాలీలో గడ్డం వినోద్, కాంగ్రెస్ నాయకులు

భీమారం, డిసెంబర్ 3 : భీమారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ సంబురాలు ఆదివారం నిర్వహించారు. చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూర్ ఎమ్మెల్యే గెలుపొంది భీమారం చెరుకోగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. వివేక్‌ను ఘనంగా సన్మానించారు. పార్టీ శ్రేణులు పటాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఆవుడం క్రాస్ రోడ్డు సమీపంలో కాంగ్రెస్ జెండాలతో విజయోత్సవర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మూల రాజిరెడ్డి, చెకూర్తి సత్యనారాయణరెడ్డి, పోడెటి రవి, ఎన్నమొళ్ల అశోక్, అర్కల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, డిసెంబర్ 3 : బెల్లంపల్లి ఎమ్మెల్యేగా గడ్డం వినోద్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో తాండూర్ మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున పటాకులు కాల్చుతూ డ్యాన్స్‌లు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. నాయకులు సూరం రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ ఈసా, నాయకులు సిరంగి శంకర్, గట్టు మురళీధర్‌రావు, కడారీ రత్నాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెన్నెలలో..

నెన్నెల, డిసెంబర్ 3 : బెల్లంపల్లి ఎమ్మెల్యేగా గడ్డం వినోద్ విజయం సాధించడంతో నెన్నెల మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. గ్రామాల్లో పటాకులు కాల్చుతూ ర్యాలీలు నిర్వహించారు. నాయకులు గట్టు మల్లేశ్, బొమ్మెన హరీశ్‌గౌడ్, తోట శ్రీనివాస్, కిషన్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, మహేశ్, మంచేర్ల వెంకటేశ్, పుప్పాల అంజన్న, గజేందర్‌సింగ్, సుంకరి శ్రీనివాస్, చెన్నోజీ శంకరయ్య, గట్టు భానేశ్, మోహిద్ ఖాన్ , కార్యకర్తలున్నారు.

వేమనపల్లి మండలంలో..

వేమనపల్లి, డిసెంబర్ 3 : బెల్లంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్యపై గెలుపొందడంతో ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. నీల్వాయి గ్రామంలో మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీ సంతోష్‌కుమార్, మండల అధ్యక్షుడు సాబీర్ అలీల ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి మధు, శంకర్‌గౌడ్, సీహెచ్ దామోదర్‌రెడ్డి, మస్కు చంద్రశేఖర్ , మధుకర్‌గౌడ్, రామదాసు, శంకర్, పున్నం, భగవంతం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసక్తిగా ఎన్నికల ఫలితాల వీక్షణం

మందమర్రి, డిసెంబర్ 3: మందమర్రి ప్రజలు ఆదివారం వెలువడిన శాసన సభ ఎన్నికల ఫలితాలను టీవీలలో ఆసక్తిగా వీక్షించారు. ఫలితాలు విడుదల సందర్భంగా ప్రధాన రహదారులు బోసిపోయాయి. పట్టణ ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఇండ్లలోనే ఉదయం నుంచి ఫలితాలను వీక్షించగా వివిధ అవసరాల పై మార్కెట్, పాత బస్టాండ్ ఏరియా, పాలచెట్టు ఏరియాలలో దుకాణాల సముదాయాల వచ్చిన ప్రజలు హోటళ్లు, టీస్టాళ్ల వద్ద గల టీవీలలో గుంపులు గుంపులుగా చేరి ఎన్నికల ఫలితాల ప్రసారాలను ఆసక్తిగా వీక్షించారు. హోటళ్లు, టీ స్టాళ్లతో పాటు పలు దుకాణాల వద్ద సందడి నెలకొంది.

తాండూర్‌లో సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

కాసిపేటలో ప్రధాన పార్టీలు సాధించిన ఓట్లు..

కాసిపేట : సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

కాసిపేట, డిసెంబర్ 3 : అసెంబ్లీ ఓట్ల లెక్కింపు పూర్తి కాగా బెల్లంపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ గెలుపొందారు. కాసిపేట మండలంలోని మొత్తం 35 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 26868 కాగా 21193 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా కాసిపేట మండలంలో మొత్తం 78 శాతం పోలింగ్ నమోదైంది. కాసిపేట మండలంలోని 1వ పోలింగ్ కేంద్రం వెంకటాపూర్‌లో కాంగ్రెస్‌కు 279, బీఆర్ఎస్‌కు 156, బీజేపీకి 5, 2వ కేంద్రం అరడిపల్లిలో కాంగ్రెస్‌కు 32, బీఆర్ఎస్‌కు 40, బీజేపీ 1, 3వ కేంద్రం సోనాపూర్‌లో కాంగ్రెస్ 286, బీఆర్ఎస్ 145, బీజేపీ 5, 4వ కేంద్రం గట్రావ్‌పల్లిలో కాంగ్రెస్ 498, బీఆర్ఎస్ 134, బీజేపీ 8, దేవాపూర్‌లోని 5వ కేంద్రంలో కాంగ్రెస్ 338, బీఆర్ఎస్ 219, బీజేపీ 15, 6వ కేంద్రంలో కాంగ్రెస్ 322, బీఆర్ఎస్ 168, బీజేపీ 23, 7వ కేంద్రంలో కాంగ్రెస్ 395, బీఆర్ఎస్ 219, బీజేపీ 23, 8వ కేంద్రంలో కాంగ్రెస్ 392, బీఆర్ఎస్ 201, బీజేపీ 24, 9వ కేంద్రంలో కాంగ్రెస్ 136, బీఆర్ఎస్ 89, బీజేపీ 32, 10వ కేంద్రంలో కాంగ్రెస్ 150, బీఆర్ఎస్ 107, బీజేపీ 56, 11వ కేంద్రంలో కాంగ్రెస్ 434, బీఆర్ఎస్ 264, బీజేపీ 49, 12వ కేంద్రంలో కాంగ్రెస్ 404, బీఆర్ఎస్ 235, బీజేపీ 46, 13వ కేంద్రంలో కాంగ్రెస్ 314, బీఆర్ఎస్ 267, బీజేపీ 21, 14వ కేంద్రం మల్కేపల్లిలో కాంగ్రెస్ 513, బీఆర్ఎస్ 212, బీజేపీ 10, 15వ కేంద్రం రొట్టెపల్లిలో కాంగ్రెస్ 147, బీఆర్ఎస్ 76, బీజేపీ 2, ధర్మారావుపులో 16వ కేంద్రంలో కాంగ్రెస్ 508, బీఆర్ఎస్ 322, బీజేపీ 21, 17వ కేంద్రంలో కాంగ్రెస్ 369, బీఆర్ఎస్ 271, బీజేపీ 11, 18వ కేంద్రం పల్లంగూడలో కాంగ్రెస్ 558, బీఆర్ఎస్ 252, బీజేపీ 18, 19వ కేంద్రం కోనూర్‌లో కాంగ్రెస్ 448, బీఆర్ఎస్ 376, బీజేపీ 6, 20వ కేంద్రం కోమటిచేను కాంగ్రెస్ 358, బీఆర్ఎస్ 272, బీజేపీ 7, 21వ కేంద్రం రేగులగూడ కాంగ్రెస్ 230, బీఆర్ఎస్ 146, బీజేపీ 5, 22వ కేంద్రం కొండాపూర్‌లో కాంగ్రెస్ 270, బీఆర్ఎస్ 203, బీజేపీ 3, ముత్యంపల్లిలోని 23వ కేంద్రంలో కాంగ్రెస్ 475, బీఆర్ఎస్ 280, బీజేపీ 22, 24వ కేంద్రంలో కాంగ్రెస్ 471, బీఆర్ఎస్ 313, బీజేపీ 27, 25వ కేంద్రంలో కాంగ్రెస్ 430, బీఆర్ఎస్ 227, బీజేపీ 29, కాసిపేటలోని 26వ కేంద్రం కాంగ్రెస్ 580, బీఆర్ఎస్ 654, బీజేపీ 23, 27వ కేంద్రం కాంగ్రెస్ 542, బీఆర్ఎస్ 175, బీజేపీ 25, 28వ కేంద్రం కాంగ్రెస్ 293, బీఆర్ఎస్ 157, బీజేపీ 6, 29వ కేంద్రం కాంగ్రెస్ 252, బీఆర్ఎస్ 86, బీజేపీ 6, 30వ కేంద్రంలో కాంగ్రెస్ 339, బీఆర్ఎస్ 194, బీజేపీ 7, 31వ కేంద్రంలో కాంగ్రెస్ 438, బీఆర్ఎస్ 187, బీజేపీ 10, 32వ కేంద్రంలో కాంగ్రెస్ 346, బీఆర్ఎస్ 114, బీజేపీ 7, 33వ కేంద్రం పాత వరిపేటలో కాంగ్రెస్ 193, బీఆర్ఎస్ 96, బీజేపీ 3, పెద్దనపల్లిలో 34వ కేంద్రంలో కాంగ్రెస్ 334, బీఆర్ఎస్ 105, బీజేపీ 11, 35వ కేంద్రం కాంగ్రెస్ 279, బీఆర్ఎస్ 108, బీజేపీ 13 ఓట్లు వచ్చాయి.

సేవా కార్యక్రమాలతోనే విజయం సాధించాం

● కాంగ్రెస్ చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వివేక్ వెంకట స్వామి

గెలిచినట్లు ధ్రువీకరణ పత్రాలను చూపిస్తున్న వివేక్ వెంకట స్వామి

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 3 : చెన్నూర్ నియోజకవర్గంలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలతోపాటు కాకా వెంకటస్వామి, మా అన్న వినోద్ చేపట్టిన అభివృద్ధి పనులే విజయాన్ని అందించాయని కాంగ్రెస్ చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకున్నాయని, అవి కాక వెంకట స్వామి చేసిన సేవా, అభివృద్ధి వల్లనే సాధించామన్నారు. జైపూర్ పవర్ ప్లాంటు, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ రీ ఓపెన్ చేసింది మా కుటుంబమేనన్నారు. ఒక నెల ప్రచారంలోనే ప్రజలు అధిక మెజార్టీతో గెలిపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసమే పని చేస్తుందని, ప్రజల కోరిక మేరకే ఇక్కడ ఎమ్మెల్యేగా బరిలో దిగానని, వారే గెలిపించుకున్నారన్నారు. వారందరికీ నేను రుణపడి ఉన్నానని, నియోజక వర్గాన్ని మొదటి స్థానంలో నిలబెడుతానన్నారు.

సేవ చేయడానికి అవకాశం ఇచ్చారు...

● కాంగ్రెస్ బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి వినోద్

రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వినోద్

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 3 : చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల ప్రజలు మాకు సేవ చేసేందుకు అవకాశం కల్పించారని కాంగ్రెస్ బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ మా నాన్న మీద విశ్వాసంతో మాకు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందని, నియోజక వర్గ ప్రజలు మంచి మెజార్టీతో మమ్ముల గెలిపించారన్నారు. ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మా నాన్న కాక వెంకట స్వామి ఆశీర్వాదం మమ్ముల గెలిపించిందన్నారు. చెన్నూర్‌లో మా తమ్ముడు వివేక్ వెంకట స్వామికి, బెల్లంపల్లి నియోజక వర్గంలో నాకు అభివృద్ధి చేసే అవకాశం కల్పించారన్నారు. స్థానికంగా ఉండేందుకు ఇక్కడే నివాసం ఏర్పాటు చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. గతంలో నేను చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసునని, ఆ పనులే నా తమ్ముడి విజయానికి బాటలు వేశాయన్నారు. ప్రజలకు మరింత సేవ చేయడమే లక్ష్యంగా సాగుతామన్నారు.

శ్రీకాంతాచారి వర్ధంతి

నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

కాసిపేట, డిసెంబర్ 3 : కాసిపేట మండల కేంద్రంలోని ముత్యంపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి సిలోజు మురళి, గ్రామ అధ్యక్షుడు చింతోజు ప్రభాకర్, కార్యదర్శి సిలోజు శ్రీనివాస్, కోశాధికారి సిలోజు నరసింహా, జనార్ధన్, శంకరయ్య, రమేశ్, రాములు, రాజన్న, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.